విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ఎదులాపురం, ఆగస్టు 2: ఆదిలాబాద్‌లోని సుభాష్ నగర్‌లోని ఎంపీ యూపీఎస్, ఉన్నత పాఠశాలల్లో వసూద ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సుగుణ, మాజీ చైర్మన్ మహ్మద్ రఫీక్ హెచ్ఎం సంధ్యరాణి, వసూద ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలలో పాము కలకలం

ఎదులాపురం, ఆగస్టు 2: ఆదిలాబాద్‌లోని బట్టిసావర్గం యూపీఎస్ పాఠశాలలో పాము కనబడడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. శుక్రవారం ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు తరగతి గదిలో పామును చూసి భయంతో పరుగులు తీశారు. వెంటనే ఉపాధ్యాయులు పాములు పట్టే వారిని పిలిపించి బయటకు తీసి చంపించారు.

సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

ఎదులాపురం, ఆగస్టు 2 : తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులకు వేతనాలు పెంచడం హర్షణీయమని కళాకారులు గట్టు వెంకట్‌రావ్ అన్నారు. ఆదిలాబాద్ కళాకారుల బృందం శుక్రవారం అమరవీరుల స్తూపం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కళాకారులు గుంజాల రమేశ్, చకటి రవి, రాజలింగు, శంకర్, గోవింద్, నర్సమ్మ, శ్రీలత పాల్గొన్నారు.

విద్యార్థులు హాజరుకావాలి

ఉట్నూర్ రూరల్, ఆగస్టు 2 : మండలంలోని లాల్‌టెక్టి పాలిటెక్నిక్ కళాశాలలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 14వ తేదీన నిర్వహించే తక్షణ ప్రవేశాలకు హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపాల్ జీవీ నాగలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్‌లో సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు.

ముత్నూర్ వైన్స్ యజమానికి నోటీస్ జారీ

ఇంద్రవెల్లి, ఆగస్టు 2: ముత్నూర్ గ్రామంలోని మల్లికార్జున వైన్స్ యజమానికి శుక్రవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నోటీసు జారీ చేశారు. మల్లికార్జున వైన్స్ షాప్ పరిసరాల్లో పరిశుభ్రత లోపించడంతో నోటీసు జారీ చేశామని గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు స్కానింగ్ పరీక్షలు

నార్నూర్, ఆగస్టు 2 : మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఐదు ఆరోగ్య ఉప కేంద్రాలకు చెందిన 76 మంది గర్భిణులకు స్కానింగ్ పరీక్షలు చేశారు. మాతాశిశువు ఆరోగ్య పరీక్షలను పరీక్షించి, సలహా, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యుడు రాంబాబు, సీహెచ్‌వో లక్ష్మి, హెచ్ వో చౌహాన్ చరణ్‌దాస్, సిబ్బంది, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

నార్నూర్, ఆగస్టు 2 : శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వైద్యాధికారి రాంబాబు అన్నారు. శుక్రవారం పూసిగూడ, జామడ గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరం వచ్చిన బాధితుల రక్త నమూనాలు సేకరించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది చరణ్‌దాస్, సింధు, కైలాస్, అంగన్‌వాడీ టీచర్ సుజాత, ఆశకార్యకర్త రత్నబాయి పాల్గొన్నారు.

వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు

నార్నూర్, ఆగస్టు 2 : వర్షాలతో అపరిశుభ్రత లోపంతో ప్రజలు వ్యాధుల బారినపడకుండా ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టామని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చోర్‌గావ్ గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. పెరిగిన పిచ్చిమొక్కల తొలగింపు, అపరిశుభ్రత లోపించిన ప్రదేశంలో దోమల నివారణకు స్ప్రే, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి పనులు చేపట్టారు.

మరిన్ని సౌకర్యాలు కల్పిస్తాం

- నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్
- మినీ స్టేడియం పరిశీలన

నిర్మల్‌చైన్‌గేట్: మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ అర్బన్, ఆగస్టు 2 : మినీ స్టేడియంలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. శుక్రవారం నిర్మల్‌లోని ఎన్టీఆర్ మైదానంలో మార్నింగ్ వాకర్లతో కలిసి ఉదయపు నడకలో ఆయన పాల్గొన్నారు. వాకర్లతో కలిసి మాట్లాడారు. మెరుగైన ఆరోగ్యానికి నడక చాలా కీలకమని అన్నారు. మైదానంలో వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

తల్లిపాలు బిడ్డకు అమృతం

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 2 : తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి సంక్షేమ అధికారి ఫైజాన్ అహ్మద్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్మల్ మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు రోగనిరోధక శక్తిని పెంచుతాయన్నారు. ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దవాఖానలో బాలింతలు, గర్భిణులకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, సీడీపీవో నాగమణి, హెచ్‌వోడీ డాక్టర్ సరోజ, జిల్లా ఉప వైద్యాధికారి రాజేందర్, నర్సింగ్ సూపరింటెండెంట్ ధనలక్ష్మి, వైద్యులు, సూపర్‌వైజర్ విజయగౌరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన ఉపాధ్యాయులు

నిర్మల్ అర్బన్, ఆగస్టు 2 : హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ప్రభుత్వానికి కృతజ్ఞత సభ ఆహ్వాన కార్యక్రమానికి జిల్లాకు చెందిన 465 మంది ఉపాధ్యాయులు గురువారం 11 బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. నిర్మల్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జెండా ఊపి ప్రారంభించారు. నిర్మల్ నుంచి 7, భైంసా, ముథోల్ నుంచి 3, ఖానాపూర్ ఒక బస్సులో బయలుదేరారు. బస్సుల్లో వెళ్లిన వారిలో డీఈవో రవీందర్ రెడ్డి, జడ్పీ సీఈవో గోవింద్, తదితరులున్నారు.

సీఎం కృతజ్ఞత సభకు తరలిన ఉపాధ్యాయులు

ఖానాపూర్, ఆగస్టు 2: హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న సీఎం కృతజ్ఞత సభకు ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాల నుంచి ఉపాధ్యాయులు శుక్రవారం తరలివెళ్లారు. వెళ్లిన వారిలో ఉపాధ్యాయులు హుస్సేన్, రమేశ్, ఇమ్రాన్, వెంకట్రావ్, కిషన్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం

బోథ్, ఆగస్టు 2 : సొనాల పంచాయతీలో పది సంవత్సరాలుగా కార్యదర్శిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సంటి స్వామిని శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెట్లపెల్లి సదానందం, మాజీ ఉప సర్పంచ్ రమాయి గంగామణి, మాజీ వార్డు సభ్యులు భోజరాజ్, జీవన్, పంచాక్షరి కల్పన, సంగీత, జ్యోత్స్న, లక్ష్మి, మురళీధర్, ప్రకాశ్, టీచర్, మేర శ్రీను, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఏజీపీకి సన్మానం

బోథ్, ఆగస్టు 2 : బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా నియమితులైన పంద్రం శంకర్‌ను శుక్రవారం రిటైర్డ్ న్యాయమూర్తి శ్యాం మోహన్‌రావ్ సన్మానించారు. హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలిసిన సందర్భంగా శాలువాతో సత్కరించారు. వీరితో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వామన్‌రావ్ దేశ్‌పాండే, అసోసియేషన్ సభ్యులు శాలువాలతో సత్కరించారు.

ప్రాజెక్టు పనులను అడ్డుకున్న గ్రామస్తులు

నేరడిగొండ, ఆగస్టు 2 : మండలంలోని కుప్టి ప్రాజెక్టు పనులకు సంబంధించిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చేపడుతుండగా కుమారి, కుప్టి గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. ప్రాజెక్టుకు నిర్వాసితులకు ఎలాంటి సమాచారం లేకుండా ప్రాజెక్టు భూ పరిశీలన చేయడం సరికాదని వాగ్వాదానికి దిగారు. ప్రాజెక్టు పనులు చేపట్టాలనుకుంటే పూర్తి స్థాయిలో నిర్వాసితులకు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిమాండ్‌లు నెరవేరే వరకు పనులను ఆపేయాలని అధికారులకు గ్రామస్తులు సూచించారు. దీంతో అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు.

శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పరీక్షలు చేయించుకుంటున్న దివ్యాంగులు

నిర్మల్ అర్బన్, ఆగస్టు 2: గుర్తింపు శిబిరాలను దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విలీన విద్య సమన్వయకర్త ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం నిర్మల్‌లోని టీఎన్‌జీవో సంఘ భవనంలో జిల్లాలోని పాఠశాలలో చదువుతున్న 18 సంవత్సరాల దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ, గుర్తింపు శిబిరం నిర్వహించారు. జిల్లాలోని 246 మంది విద్యార్థులు ఈ శిబిరానికి రాగా అలింకో వైద్యులు రూపేశ్, అమన్, లియోలు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. త్వరలో ఉపకరణానాలను పంపిణీ చేస్తామని తెలిపారు.

కోర్టుకు హాజరైన ఉద్యమ ఆదివాసీ నాయకులు

ఉట్నూర్, ఆగస్టు 2 : ఉట్నూర్‌లో జూనియర్ సివిల్ జడ్జి, జ్యూడిషియర్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ కోర్టుకు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్కబాపురావ్, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పరాణి, జై ఆదివాసీ యువశక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆడా హన్మంత్‌రావు శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు చేస్తున్న తరుణంలో పోలీసులు అక్రమంగా కేసులు పెట్టి ఉద్యమ నాయకులను అణిచివేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కానీ ఆదివాసీ హక్కుల కోసం ఎన్ని కేసులు పెట్టిన నిరంతరం పోరాడుతునే, చట్టాలను సాధించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడ ఆదివాసీ ఉద్యమ కేసులను వాదిస్తున్నా న్యాయవాది ప్రభాకర్, శ్రీనివాస్ ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 2 : ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ శ్వేత సూచించారు. నిర్మల్‌లోని రాంనగర్ కాలనీలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది రమణ, తదితరులు పాల్గొన్నారు.

14వ వార్డులో..

నిర్మల్‌లోని 14వ వార్డుల్లో మున్సిపల్ సిబ్బంది కాలనీలో పారిశుధ్య పనులు చేశారు. డ్రైనేజీలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. మురుగు నీటి గుంతల్లో దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్‌బాల్స్ వేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ దేవీదాస్, పర్యావరణ అధికారి అజారోద్దీన్, జవాన్ శంకర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్, ఆగస్టు 2 : న్యూలోలం గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ అధికారులు, ఈజీఎస్ సిబ్బందితో కలిసి ఎంపీడీవో అరుణరాణి మొక్కలు నాటారు. అనంతరం డ్రైడే సందర్భంగా గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 2: వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రైడే కార్యక్రమంలో భాగంగా నిర్మల్ పట్టణంలోని మదీనకాలనీ, గుల్జార్‌మార్కెట్, పలు ప్రాంతాల్లో శుక్రవారం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఇండ్లలోని కుండీలలో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి, డీపీఎంవో రాజేశ్వర్, ఎస్‌యూవో వేణురావు, హెచ్ఎస్ భోజారెడ్డి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మల్ రూరల్ సీఐగా రామకృష్ణ

సోన్, ఆగస్టు 2: నిర్మల్ రూరల్ సీఐగా ఎస్ రామకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మల్టీజోన్ -1 హైదరాబాలో విధులు నిర్వహించిన రామకృష్ణ నిర్మల్ రూరల్‌కు బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన శ్రీనివాస్ మల్టీ జోన్-1 హైదరాబాద్‌కు అటాచ్ చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్

భైంసా, ఆగస్టు 2 : ముథోల్ నియోజకవర్గంలోని 11 మందికి లబ్ధిదారులకు రూ.13 లక్షల73వేలు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరయ్యాయి. శుక్రవారం భైంసాలో మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ వారి కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శంకర్ చంద్రే, దేవీదాస్, ఓం ప్రకాశ్ లడ్డా, చంద్రకాంత్, గంగారెడ్డి, సుదర్శన్ రెడ్డి, బషీర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

దొరికిన సెల్‌ఫోన్ అందజేత

నిర్మల్ అర్బన్, ఆగస్టు 2 : నిర్మల్‌లోని శివాజీచౌక్‌లో గురువారం అర్ధరాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు గణేశ్, తిలక్, భాస్కర్, అనిల్‌కు సెల్‌ఫోన్ దొరికింది. బాధితుడు దేవేందర్ సెల్‌ఫోన్‌కు కాల్ చేసి తన ఫోన్ పోయిందని తెలిపాడు. అతని వివరాలు తెలుసుకొని సెల్‌ఫోన్ అప్పగించారు. పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి

దిలావర్‌పూర్, ఆగస్టు 2 : విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యంతో ఇష్టపడి చదువుకోవాలని నిర్మల్‌కు చెందిన ప్రముఖ వైద్యులు దేవేందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మాయపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు బ్యాగులు, నోట్‌పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రెడ్డి ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ అధ్యక్షుడు పుష్పల, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్కిల్ కళాశాలను ఏర్పాటు చేయాలి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 1: నిర్మల్ జిల్లా విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం స్కిల్ కళాశాలను జిల్లాలో ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి యూనివర్సిటీ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం అభినందనీయమన్నారు.

అంగన్‌వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 2 : అంగన్‌వాడీ అందిస్తున్న సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మిషన్ శక్తి ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు శైలజ అన్నారు. మహిళా సాధికారతలో భాగంగా శుక్రవారం మామడ మండలం ఆదర్శనగర్ కాలనీలో మహిళా సాధికారత ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రభుత్వ దవాఖానలో ప్రసవం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీ అందజేత

భైంసా టౌన్, ఆగస్టు 2 : ఇటీవల జరిగిన బదిలీల్లో మాటేగాం ప్రాథమిక పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు రవి జాదవ్ రూ.26వేల విలువ గల టీవిని పాఠశాలకు అందజేశారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను, గ్రామపంచాయతీ కార్యదర్శిని శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం రమణారావు ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ రావు, వీడీసీ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్, భోజన్న పాల్గొన్నారు.

కళాశాలను సందర్శించిన సుబేదార్ మేజర్

ఎదులాపురం, ఆగస్టు 2: ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్ అండ్ కామర్స్) ఎన్‌సీసీ యూనిట్‌ను కొత్తగా వచ్చిన సుబేదార్ మేజర్ భగీరథ రామ్ సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతిక్ బేగం మాట్లాడుతూ విద్యార్థులకు మంచి శిక్షణ ఇవ్వాలని కళాశాలలో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సుబేదార్ కెడెట్లను ఉద్దేశించి మాట్లాడుతూ తనే స్వయంగా శిక్షణ తరగతులు తీసుకుంటానని తెలిపారు.

2వ రోజు 442 మంది వెరిఫికేషన్ పూర్తి

ఎదులాపురం, ఆగస్టు 2: డీఈఈసీఈటీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ రెండో రోజు ప్రశాంతంగా ముగిసిందని ఆదిలాబాద్ డైట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉమ్మడి జిల్లా అభ్యర్థులు రాగా వారి ధ్రువపత్రాలను పరిశీలించారు. కాగా శుక్రవారం 550 మంది అభ్యర్థులకు గాను 442 మంది హాజరై తమ సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్నారని 108 మంది హాజరు కాలేదని వివరించారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

ఇంద్రవెల్లి, ఆగస్టు 2: విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలని హైమన్‌డార్ఫ్-బెట్టి ఎలిజిబెత్ స్మారక గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు దుర్వా సంతోష్ అన్నారు. శుక్రవారం ముత్నూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో హైమన్‌డార్ఫ్-బెట్టి ఎలిజిబెత్ స్మారక గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు దుర్వా సంతోష్ 120 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్ను, పెన్సిళ్లు ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. అదేవిధంగా ముత్నూర్ గ్రామంలోని చిరు వ్యాపారం చేసుకొని జీవనం గడుపుతున్న వ్యాపారస్తులకు గొడుగులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మెస్రం రవీందర్, ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

బాసర, ఆగస్టు 2 : గోదావరి నీటి పారుదల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అభివృద్ధి కోసం బాసరలోని శ్రీ వేదభారతి పీఠం వ్యవస్థాపకుడు శ్రీ వేద విద్యానంద గిరి స్వామి రూ.50వేలు విరాళంగా అందజేశారు. రైతులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

టెండర్ల ద్వారా రూ.8.49 లక్షల ఆదాయం

బాసర, ఆగస్టు 2 : బాసరలోని ఆలయంలో వివిధ వ్యాపార సముదాయాలకు శుక్రవారం టెండర్లను నిర్వహించినట్లు ఆలయాధికారులు తెలిపారు. ఈ టెండర్ల ద్వారా రూ. 8,49,703 ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు.

విద్యార్థులకు బస్సుపాసులు అందజేత

కుభీర్, ఆగస్టు 2 : మాలేగాం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఆయా గ్రామాలకు చెందిన విద్యార్థులకు ఆర్టీసీ అధికారి సుధాకర్ ఉచిత బస్సు పాసులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాబు పాల్గొన్నారు.

బీమా మేళా

కుభీర్, ఆగస్టు 2 : పల్సి గ్రామంలో శుక్రవారం తపాలా శాఖ ఆధ్వర్యంలో బీమా మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా భైంసా సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ తపాలా బీమా తమ కుటుంబాలకు ధీమాను అందిస్తుందని అన్నారు. తపాల శాఖలో రూ.10 లక్షల నుంచి 20 లక్షల వరకు ప్రమాద బీమా చేయించుకోవచ్చని అన్నారు. పల్సి బీపీఎం షోయబ్ అక్తర్, బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ రాజన్న, రాజ్‌కిరణ్, తపాల శాఖ సిబ్బంది రవి, ప్రవీణ్, రమేశ్, నవీన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

పోస్టల్ పథకాలపై అవగాహన

సోన్, ఆగస్టు 2 : నిర్మల్ మండలం చిట్యాల్ గ్రామంలోని బ్రాంచ్ పోస్టాఫీసులో నిర్వహించిన తపాల శాఖలోని వివిధ పొదుపు, బీమా పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సదస్సుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీదేవిరెడ్డి, సిద్ధార్థరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోస్టల్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పథకాలకు ఆకర్షితులపై 282 మంది పొదుపు ఖాతాలు పాలసీలు తీసుకోవడం జరిగింది. కార్యక్రమంలో భైంసా సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ దిలీప్‌కుమార్, ఐపీపీబీ బ్రాంచ్ మేనేజర్ కల్యాణ్, నరేశ్, పవన్, సాయిచరణ్, ప్రవీణ్, సాయన్న, నర్సింహారెడ్డి, భాగ్యలక్ష్మి, నగేశ్, సందీప్, పాల్గొన్నారు.

ఇన్‌చార్జి డీడీకీ సన్మానం

ఉట్నూర్, ఆగస్టు 2 : ఉట్నూర్‌లోని ఐటీడీఏలో డీడీగా బాధ్యతలు స్వీకరించిన వసంత్‌రావును నాలుగో తరగతి ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాతో సన్మానించారు. ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు షౌకత్‌హుస్సేన్, కేబీసీ నారాయణ, బొజ్జు, భగవంత్‌రావ్, నితిన్, కమలబాయి, ఈరమ్మ, రాందాశ్ ఉన్నారు.

పింగళి వెంకయ్య జయంతి

కుంటాల, ఆగస్టు 2: కుంటాలలోని శాంతినికేతన్ విద్యానిలయంలో భారత జాతీయ త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోష్, డైరెక్టర్ ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఈవోను కలిసిన బాలమిత్రులు

ఎంఈవోను సన్మానిస్తున్న బాల్య మిత్రులు

ఎదులాపురం, ఆగస్టు 2 : ఆదిలాబాద్‌కు చెందిన ఎంఈవో సోమయ్య కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి 19 ఏళ్ల తర్వాత బదిలీపై రావడంతో బాల్య మిత్రులు కలిశారు. ఆదిలాబాద్ అర్బన్ ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించిన సోమయ్యను శాలువాతో సన్మానించి చిన్న నాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో బాల్య మిత్రులు ప్రమోద్ కుమార్ ఖత్రి, విలాస్, బీర్కూర్ వార్ నగేశ్ కుమార్, నరేశ్ రెడ్డి, వెంకటి పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించుకోవాలి

మొక్కలను పరిశీలిస్తున్న ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్

ఇంద్రవెల్లి, ఆగస్టు 2: హరితహారంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హీరాపూర్ సమీపంలోని ప్రధానరోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఈజీఎస్ సిబ్బంది సుందర్‌సింగ్, సంతోష్ పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ

జైనథ్, ఆగస్టు 2 : అర్హులైన రైతుల